


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక

శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.

కర్నూలు సంపుటి : 03, సంచిక : 318 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/శుక్రవారం - 24 - జులై - 2026
Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

## నీట్‌ను రద్దు చేయాల్సిందే

### జంతర్ మంతర్ విద్యార్థుల ఆందోళనకు స్టాలిన్ మద్దతు




రాష్ట్రాల విద్యా విధానాలను గౌరవించాలన్న స్టాలిన్

కోట్లు పిండుకునే కోచింగ్ సెంటర్ల ఆధిపత్యానికి నీట్ రెడ్ కార్పెట్ పరిచిందని మండిపాటు

రాష్ట్రాల హక్కులు కాపాడబడాలంటే నీట్ రద్దు అనివార్యమని వ్యాఖ్య

## అంతరిక్షంలో 3 భారతీయ వంటకాలకే చోటు..

### అసలు విషయం చెప్పిన శుభాంశు శుక్లా




మూడు భారతీయ వంటకాలకే అనుమతి

గాజర్ హల్వా, మూంగ్ హల్వా, ఆమ్‌రస్ ఎంపిక

పరీక్షల్లో నిలవని మిగతా వంటకాలు

సమయం లేక పూర్తి కాని పరీక్షలు

వంటకాలు సహచరులతో పంచుకున్న శుక్లా

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే.. చర్చలకు తావులేదు: సీజేపీ

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గేది లేదన్న సీజేపీ

తదుపరి చర్చలు నిరసన స్థలమైన జంతర్ మంతర్‌లోనే జరగాలని డిమాండ్




ఢిల్లీ,: పరీక్షా పత్రాల లీకేజీల వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని, ఈ డిమాండ్‌పై ఎలాంటి చర్చలకు, రాజీకి తావులేదని 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరపాలనుకుంటే, నిరసన జరుగుతున్న జంతర్ మంతర్ వద్దకే రావాలని స్పష్టం చేసింది.




## ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రతి వర్షపు చుక్కనూ కాపాడుకుందాం: మంత్రి పొన్నం ప్రభాకర్

- ఎల్‌నినో కారణంగా తెలంగాణలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్న పొన్నం
- అధికారులకు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- ఆరుతడి పంటలు వేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచన

## క్షమాపణ చెప్పకుంటే లీగల్ నోటీసు పంపుతా..

### రేవంత్‌కు కేటీఆర్ హెచ్చరిక

- గ్లోబరీనాతో తమకు సంబంధం లేదన్న కేటీఆర్
- సీఎం ఆరోపణలు పూర్తిగా అసత్యమని వ్యాఖ్య
- ఆరోపణలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్
- లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక
- రేవంత్ కనీసం ఒక్కసారైనా ముఖ్యమంత్రిలా ప్రవర్తించాలంటూ ఘాటు విమర్శలు




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు తన లీగల్ టీమ్ త్వరలోనే ముఖ్యమంత్రికి నోటీసు పంపనుందని వెల్లడించారు. కొడంగల్‌లో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన

## ఏపీ కేబినెట్ సమావేశం.. నేతన్న భరోసాకు ఆమోదం, ఉద్యోగాల భర్తీపై ఉపసంఘం

- చేనేత కార్మికుల కోసం 'నేతన్న భరోసా' పథకానికి ఆమోదం
- 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై అధ్యయనానికి ఉపసంఘం
- నేరడి బ్యారేజ్ నిర్మాణానికి రూ. 641 కోట్ల పరిపాలనా అనుమతి
- పుష్కరాల నిర్వహణ, బందోబస్తు కోసం రూ. 50 కోట్లు విడుదల




అమరావతి,: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం అమరావతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచే 'నేతన్న భరోసా' పథకానికి పచ్చజెండా ఊపిన కేబినెట్, రెండో దశ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశాన్ని మాత్రం మరింత అధ్యయనం కోసం మంత్రివర్గ ఉపసంఘానికి అప్పగించింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం, 'నేతన్న భరోసా' పథకం కింద 50 ఏళ్లలోపు వయసున్న దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న చేనేత కార్మికులకు ఏటా రూ. 25,000 ఆర్థిక సాయం అందించనున్నారు. ఇక, 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై మరింత లోతుగా అధ్యయనం చేసి, నివేదిక సమర్పించాలని మంత్రివర్గ ఉపసంఘాన్ని సీఎం ఆదేశించారు. ఉపసంఘం నివేదిక అందిన తర్వాత,

## ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ.. పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు

కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ

దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా

తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం

యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ







## రంగనాథ్‌ను ఆర్మీ బ్యారక్స్‌లో పెట్టండి.. హైకోర్టు సంచలన వ్యాఖ్యలు!

## కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనం.. చంద్రబాబుపై భూమన తీవ్ర విమర్శలు




- తిరుపతిలో 16 ఎకరాల భూమిని భూమన కబ్జా చేశారనే ఆరోపణలు
- భూమిని స్వాధీనం చేసుకున్న ప్రభుత్వం

21 ఏళ్ళ క్రితమే ఆ భూమిని కొనుగోలు చేశానన్న భూమన

- గతంలో సీఎంగా ఉన్నప్పుడు ఇవి ఆక్రమణలుగా మీకు కనిపించలేదా అని ప్రశ్న

అమరావతి,: టీటీడీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకరరెడ్డి తిరుపతిలో భూకబ్జా చేసినట్టు ఆరోపణలు వచ్చిన దాదాపు 16 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూడా అధికారులు కూల్చివేశారు.

## వర్షాలు, వరదలతో అసోం విలవిల: 41కి చేరిన మృతుల సంఖ్య




- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఉగ్రరూపం దాల్చిన నదులు
- తీవ్రంగా ప్రభావితమైన 6.53 లక్షల మంది ప్రజలు
- ముంపుకు గురైన 939 గ్రామాలు

## ప్రధాన్ రాజీనామాను బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదు?: రేవంత్ రెడ్డి

- ఫిర్యాదు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్
- తప్పుడు ఫిర్యాదు అయితే లోపల వేయిస్తానని హెచ్చరిక
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ డిమాండ్ చేయడం లేదని విమర్శ



హైదరాబాద్: తనకు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయంటూ వస్తున్న ఆరోపణలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన ఆయన, తనపై వస్తున్న ఆరోపణలపై దమ్ముంటే ఫిర్యాదు చేయాలని సవాల్ విసిరారు. ఒకవేళ అది తప్పుడు ఫిర్యాదు అని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తన ఓటు బదిలీ కోసం నిబంధనల ప్రకారం ఇప్పటికే కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓట్లను తొలగించారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, అప్పటి జీహెచ్ఎంసీ కమిషనర్‌పై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఓటర్ల జాబితా సవరణ పూర్తయిందని, ప్రక్షాళన నెపంతో ఓట్లు గల్లంతు కాకుండా ఉండేందుకు బీఎల్ఓలను నియమించినట్లు వివరించారు. ఓట్లు లేకపోతే ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఎలా అందుతాయని ఆయన ప్రశ్నించారు. హైడ్రా పనితీరుపై ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు. ఈ సంస్థ ఇప్పటికే అనేక అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకుందని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా గాలికొదిలేశారని విమర్శించారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి కారణంగానే కేసీఆర్ గతంలో హరీశ్ రావును కొంతకాలం మంత్రి పదవికి దూరంగా ఉంచారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటర్‌మీడియట్ ఫలితాల వెల్లడిలో జరిగిన తప్పిదాల వల్ల 27 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్లోబరీనా సంస్థ వ్యవహారంలో కేటీఆర్ తన నిజాయతీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల మరణాలకు కారణమైన కేటీఆర్, ఇప్పటికైనా బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని ఆయన నిలదీశారు.

## మరో పోరాటానికి వైఎస్సార్‌సీపీ సిద్ధం




- 28న అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిరసన ప్రదర్శనలు చేపట్టనుంది
- డీఎస్సీలో భారీగా జరిగిన అక్రమాలను సాక్షాలతో బయటపెట్టాం
- నీట్ తప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరాటం చేస్తాం
- అమరావతి దోపిడీ నుంచి డీఎస్సీ అక్రమాల వరకూ అన్నింటినీ ప్రజల ముందు పెట్టి వైఎస్సార్‌సీపీ ప్రశ్నిస్తోంది

## ప్రమాదం కేసులో కొడుకు ఉంటే... తండ్రిని అరెస్ట్ చేస్తారా?: వరుదు కల్యాణి




రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగానే సీదిరి అప్పలరాజును అరెస్ట్ చేశారన్న వరుదు కల్యాణి

చంద్రబాబు పాలన హిట్లర్, గడాఫీలను మించిపోయిందని విమర్శ

బీసీ నాయకులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని మండిపాటు

అమరావతి,: మాజీ మంత్రి, వైసీపీ నేత సీదిరి అప్పలరాజు అరెస్ట్ పూర్తిగా చంద్రబాబు ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమేనని వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి ఆరోపించారు.

## నీట్‌ను రద్దు చేయాల్సిందే
### జంతర్ మంతర్ విద్యార్థుల ఆందోళనకు స్టాలిన్ మద్దతు

ఢిల్లీ,: దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'నీట్' పరీక్షకు వ్యతిరేకంగా రోడ్డెక్కిన విద్యార్థుల పోరాటానికి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ అండగా నిలిచారు. ఆందోళన బాట పట్టిన యువతకు తన పూర్తి మద్దతు ప్రకటిస్తూ 'ఎక్స్' వేదికగా కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును త్రిశంకు స్వర్గంలో పడేసిన నీట్‌ను పూర్తిగా రద్దు చేయడమే ఈ సమస్యకు అసలైన పరిష్కారమని స్పష్టం చేశారు. "రాష్ట్రాల విద్యా విధానాలను గౌరవించండి.. నీట్‌కు వెంటనే స్వస్తి పలకండి" అని డిమాండ్ చేశారు. ఏ ప్రాతిపదికనైతే నీట్ పరీక్షను దేశంలోకి తీసుకొచ్చారో, ఆ ఆశయాలన్నింటినీ ఈ వ్యవస్థ పూర్తిగా నీరుగార్చిందని స్టాలిన్ ఆరోపించారు. సమాన విద్యా అవకాశాలు, పారదర్శకత, నాణ్యమైన విద్య అన్నవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న పాఠశాల విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, కేవలం వేల కోట్లు పిండుకునే కార్పొరేట్ కోచింగ్ సెంటర్ల ఆధిపత్యానికి నీట్ రెడ్ కార్పెట్ పరిచిందని మండిపడ్డారు. విద్యార్థులు వ్యక్తం చేస్తున్న తీవ్ర ఆవేదన ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలని స్టాలిన్ వ్యాఖ్యానించారు. గ్రామీణ, పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల డాక్టర్ కలలను నీట్ తుంచేస్తోందని.. సామాజిక న్యాయం నిలబడాలన్నా, రాష్ట్రాల హక్కులు కాపాడబడాలన్నా నీట్ రద్దు అనివార్యమని తేల్చిచెప్పారు. ఇకనైనా కేంద్రం తన మొండివైఖరిని వీడాలని కోరుతూ, 'Ban NEET, Save Students' నినాదంతో విద్యార్థుల వైపు నిలబడి పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు.

## అంతరిక్షంలో 3 భారతీయ వంటకాలకే చోటు..
### అసలు విషయం చెప్పిన శుభాంశు శుక్లా

ఢిల్లీ,: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాని (ఐఎస్ఎస్)కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా.. తనతో మూడు భారతీయ వంటకాలు మాత్రమే తీసుకెళ్లినట్లు ఇటీవల వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్ కోసం అంతరిక్ష ఆహారాన్ని అభివృద్ధి చేస్తున్న డీఆర్‌డీవోకు చెందిన డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ ల్యాబొరేటరీ (డీఎఫ్ఆర్ఎల్) అనేక భారతీయ వంటకాలను సిద్ధం చేసినప్పటికీ, కఠిన పరీక్షల తర్వాత గాజర్ కా హల్వా, మూంగ్ దాల్ హల్వా, ఆమ్‌రస్‌కు (మామిడి పండ్ల గుజ్జు) మాత్రమే అంతరిక్ష ప్రయాణానికి అనుమతి లభించిందని చెప్పారు. రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో ఇటీవల మాట్లాడిన శుక్లా.. మొదట ఖిచ్‌డీ, పులావ్, పలు కూరలు సహా మరిన్ని భారతీయ వంటకాలను అంతరిక్షంలోకి తీసుకెళ్లాలని భావించినట్లు తెలిపారు. అయితే అక్కడ ఉండే ఆహారం భద్రత, పోషక విలువలు, సూక్ష్మజీవుల నియంత్రణ, ఎక్కువ రోజులు నిల్వ ఉండే సామర్థ్యం వంటి అనేక పరీక్షలను తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉంటుందని చెప్పారు. సమయం సరిపోకపోవడంతో మిగతా వంటకాలకు అవసరమైన అన్ని పరీక్షలు పూర్తికాలేదని వెల్లడించారు. తనతో తీసుకెళ్లిన మూడు భారతీయ వంటకాలను తాను తినలేదని, వాటిని సహచర వ్యోమగాములతో పంచుకున్నానని శుక్లా తెలిపారు. వారు ఆ వంటకాలను ఎంతో ఆస్వాదించారని చెప్పారు. "అంతరిక్షంలో మన ఆహారాన్ని ఇతరులతో పంచుకోవడం కంటే ఆనందం మరొకటి ఉండదు" అని వ్యాఖ్యానించారు. అయితే మిషన్‌లో 13 రోజులు గడిచిన తర్వాత కారం, ఉప్పు ఎక్కువగా ఉండే భారతీయ ఆహారం కోసం ఎంతో ఎదురుచూశానని శుక్లా చెప్పారు. అంతరిక్షంలో శరీరంలో జరిగే మార్పుల వల్ల రుచి, వాసన గ్రహించే సామర్థ్యం తగ్గిపోతుందని, నాసా అందించే ఆహారంలో కూడా సోడియం తక్కువగా ఉంటుందని వివరించారు. దీంతో ఉప్పు, కారం ఉన్న ఆహారం తినాలనే కోరిక ఎక్కువైందన్నారు. భూమికి తిరిగి వచ్చిన తర్వాత తన భారతీయ ఫ్లైట్ సర్జన్ అరటిచిప్స్, భాకర్‌వాడీ తీసుకురావడంతో ఎంతో సంతోషించానని శుక్లా చెప్పారు. ఈ అనుభవం గగన్‌యాన్ మిషన్ కోసం మరిన్ని భారతీయ అంతరిక్ష ఆహారాలను అభివృద్ధి చేయడంలో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే..
### చర్చలకు తావులేదు: సీజేపీ

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరపాలనుకుంటే, నిరసన జరుగుతున్న జంతర్ మంతర్ వద్దకే రావాలని స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే మీడియాతో మాట్లాడారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు మా నిరసన కొనసాగుతుంది. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదు. అదే సమయంలో, సోనమ్ వాంగ్‌చుక్ గారు తన ప్రాణాలను పణంగా పెట్టడం మాకు ఇష్టం లేదు. దేశానికి ఆయన సేవలు ఎంతో అవసరం కాబట్టి, ఆయన తన ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని కోరుతున్నాం" అని డిప్కే విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాంగ్‌చుక్ దీక్ష గురువారం నాటికి 26వ రోజుకు చేరుకుంది. కేంద్ర మంత్రులతో చర్చల విషయంపై డిప్కే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "కేంద్ర మంత్రి జేపీ నడ్డా నివాసంలో చర్చల పేరుతో మమ్మల్ని ఐదు గంటల పాటు ఎదురుచూసేలా చేశారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. ఇది సమయాన్ని వృథా చేయడమే. ఒకవైపు మమ్మల్ని చర్చలకు పిలుస్తూనే, మరోవైపు విద్యార్థులపై దారుణంగా దాడులు చేయించారు. ఇకపై ప్రభుత్వం ఏమైనా మాట్లాడాలనుకుంటే, తదుపరి సమావేశం జంతర్ మంతర్‌లోనే జరగాలి" అని ఆయన అన్నారు. ఈ ఆందోళనను రాజకీయం చేస్తున్నారన్న నడ్డా వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "ఆయనకు రాజకీయాలు అంతగా నచ్చకపోతే, పదవి నుంచి తప్పుకోవచ్చు కదా? ఎన్నికల ర్యాలీలు, ఓట్లు అడిగేది వారు. మేము విద్యార్థులకు న్యాయం చేయాలని మాత్రమే కోరుతున్నాం" అని డిప్కే బదులిచ్చారు. సీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అశుతోశ్ రంకా మాట్లాడుతూ.. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మా ప్రధాన డిమాండ్. దానిపై చర్చలేవు. వ్యవస్థలో పైనుంచి కింది వరకు అసమర్థులు, అవినీతిపరులు తిష్ట వేయడం వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయి. వీరందరి పైన ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఈ సమస్యకు పరిష్కారం లభించదు" అని తీవ్రంగా విమర్శించారు. ఈ ఉద్యమం తమ హక్కుల కోసం పోరాడేలా ఓ తరాన్ని ప్రేరేపించిందని, ఇదే తమ అతిపెద్ద విజయమని ఆయన పేర్కొన్నారు.

## ఎల్‌నినో ఎఫెక్ట్.. ప్రతి వర్షపు చుక్కనూ
### కాపాడుకుందాం: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, : ఎల్‌నినో ప్రభావం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణంలో తలెత్తిన ఈ మార్పుల దృష్ట్యా ప్రజలకు, రైతులకు నీటి ఎద్దడి రాకుండా అధికారులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఐఓసీ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం, తాగునీటి పరిస్థితులపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు హాజరయ్యారు. సమీక్ష సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో తాగునీటి కొరతతో పాటు పశువులకు గ్రాసం లభించక ఇబ్బందులు ఎదురయ్యే సూచనలు ఉన్నాయని అధికారులను హెచ్చరించారు. రాబోయే జూన్ నెల వరకు వర్షాలు పడే అవకాశం తక్కువగా ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని వెల్లడించారు. ఈ కరవు పరిస్థితులను తట్టుకోవాలంటే రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు వేసేలా అధికారులు వారికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పడిపోతున్న భూగర్భ జలమట్టాలను మళ్లీ పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందడుగు వేయాలని పొన్నం తెలిపారు. 'వీబీజీ రాంజీ' ఉపాధి హామీ పథకాన్ని ఉపయోగించుకుని ప్రతి ఊరిలో పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల తవ్వకాలు చేపట్టాలని, పడిన ప్రతి వర్షపు బొట్టునూ వృథా కాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అధికారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా, పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతూ నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## క్షమాపణ చెప్పకుంటే లీగల్ నోటీసు పంపుతా..
### రేవంత్‌కు కేటీఆర్ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి




ఈ మేరకు తన లీగల్ టీమ్ త్వరలోనే ముఖ్యమంత్రికి నోటీసు పంపనుందని వెల్లడించారు. కొడంగల్‌లో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ కేటీఆర్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. గ్లోబరీనా సంస్థతో బీఆర్ఎస్‌కు గానీ, తన కుటుంబానికి గానీ, తనకు గానీ ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పేపర్ లీక్‌లాంటి సున్నితమైన అంశంపై ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా తప్పుడు ఆరోపణలు చేయడం దురదృష్టకరమని విమర్శించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి చౌకబారు రాజకీయాల కోసం అసత్యాలను ప్రచారం చేయడం తగదన్నారు. కనీసం ఒక్కసారైనా ముఖ్యమంత్రిలా వ్యవహరించాలని రేవంత్ రెడ్డికి సూచించారు. తనపై తరచూ అసభ్యకరమైన, అర్థంలేని ఆరోపణలు చేసినప్పటికీ ప్రతి సందర్భంలో స్పందించలేదని కేటీఆర్ పేర్కొన్నారు. తాను మౌనంగా ఉండడాన్ని ఆరోపణలను అంగీకరించినట్లు భావించవద్దన్నారు. "బురదలో కుస్తీ పట్టడం నాకు ఇష్టం ఉండదు. అందుకే చాలా సందర్భాల్లో స్పందించను" అని వ్యాఖ్యానించారు.ం

## ప్రధాని మోదీ హామీ..
## గంటల్లోనే కార్యాచరణ..
## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

ఢిల్లీ,: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో నిందితులను కొత్తగా తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్-2024' కింద విచారించనున్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చట్టం కింద దోషులుగా తేలిన వారికి గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఈ కేసుల విచారణ కోసం తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. బాంబే, కలకత్తా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ హైకోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక కోర్టులు పనిచేయనున్నాయి. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగు కేసులను ఈ ఫాస్ట్-ట్రాక్ కోర్టులకు బదిలీ చేయనున్నారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి ఈ కొత్త చట్టం కింద ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో రెండు కేసులు బాంబే హైకోర్టు పరిధిలోకి వస్తాయి. ఈ కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలను, హైకోర్టులను కేంద్రం అధికారికంగా కోరనుంది. రోజువారీ విచారణ జరిపి, కేసులను త్వరగా పరిష్కరించాలని ఈ అభ్యర్థనలో పేర్కొననుంది. నీట్‌తో పాటు యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్ వంటి ఇతర పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకేజీలు కూడా ఈ కొత్త చట్టం పరిధిలోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. యువత భవిష్యత్తు, సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. "యువత భవిష్యత్తును దెబ్బతీయాలని ప్రయత్నించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ం

## రంగనాథ్‌ను ఆర్మీ బ్యారక్స్‌లో పెట్టండి..
### హైకోర్టు సంచలన వ్యాఖ్యలు!

హైదరాబాద్: సికింద్రాబాద్ లోతుకుంట భూవివాదంలో హైడ్రా అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు అనుమతి లేకుండా మళ్లీ ఆర్మీ భూముల జోలికి వస్తే హైడ్రా అధికారులకు సంకెళ్లు వేయాలని ఆర్మీని ఆదేశించింది. వివాదాస్పద భూముల్లోకి చట్టాన్ని ఉల్లంఘించి ఎవ్వరొచ్చినా సరే వెంటనే అదుపులోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటికే హైడ్రా పనితీరును పలుమార్లు తీవ్రంగా మందలించిన హైకోర్టు, మళ్లీ ఆర్మీ భూములను టచ్ చేస్తే తమకు చెప్పాలని పేర్కొంది. గురువారం లోతుకుంట భూములపై జరిగిన విచారణలో భాగంగా కీలక వ్యాఖ్యలు చేసింది. కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ హెచ్చరికలు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ కోర్టు ధిక్కరణకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది. ఒకవేళ కోర్టు ధిక్కరణ ఇలాగే కొనసాగితే అధికారులను ఆర్మీ కస్టడీకి అప్పగిస్తామని, అవసరమైతే హైడ్రా కమిషనర్‌ను ఆర్మీ బ్యారక్స్‌లో ఉంచడానికి కూడా వెనకాడబోమని కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. శాంతిభద్రతల పరిరక్షణ, కోర్టు ఆదేశాల అమలు కోసం వివాదాస్పద భూమి దగ్గర ఆర్మీ బలగాలు మోహరించాలని హైకోర్టు సూచించింది. సదరు భూములకు రక్షణగా 10 మంది జవాన్లను కాపలా ఉంచాలని ఆదేశించింది. ఒకవేళ కోర్టు స్టే ఆర్డర్లను ఉల్లంఘించి హైడ్రా అధికారులు అక్కడకు వస్తే వారిని అదుపులోకి తీసుకోవడంతో పాటు, వారు వచ్చే హైడ్రా వాహనాలను కూడా వెంటనే సీజ్ చేయాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనం..
### చంద్రబాబుపై భూమన తీవ్ర విమర్శలు

మొదటి పేజి తరువాయి

ఆ స్థలంలో ఉన్న నిర్మాణాలను కూడా అధికారులు కూల్చివేశారు. ఈ నేపథ్యంలో భూమన స్పందిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాయలసీమలో ఫ్యాక్షన్ శత్రువులు ఒకరి ఆస్తులను ఒకరు ధ్వంసం చేసి రాక్షసానందం పొందినట్లే, సీఎం చంద్రబాబు కూడా తన కుటుంబ ఆస్తులపై దాడి చేయించి తృప్తి పడుతున్నారని భూమన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని, వారి కుటుంబ ఆస్తులను ధ్వంసం చేసే దిగజారుడు రాజకీయాలకు దిగారని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నాననే కక్షతో, పగ తీర్చుకోవడానికే ఈ చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించిన భూమన... ఈ విధ్వంసాలకు భయపడి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. "21 ఏళ్ల క్రితం నేను ఈ ఆస్తులు కొనుగోలు చేశాను. ఈ ఆస్తులు నాటి సీఎంలు రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో గానీ, గతంలో మీరు సీఎం ఉన్నప్పుడు గానీ ఆక్రమణలుగా కనిపించలేదా? నా వాణిని గట్టిగా వినిపిస్తున్నందుకే ఈ కక్షసాధింపులు చేస్తున్నారు. నేను ఏనాడూ అవినీతికి, మోసాలకు పాల్పడలేదు. తిరుపతిలో రౌడీ రాజకీయాలకు తావివ్వకుండా జీవితాంతం విలువలతో కూడిన రాజకీయమే చేశాను. నేను ఆశయాల కోసం బతికేవాడిని తప్ప స్వార్థంతో బతికేవాడిని కాదు. నా కుటుంబ ఆస్తులను ఎంత ధ్వంసం చేసినా మీ తప్పులను ఎత్తిచూపుతూనే ఉంటా. మీ దాడులు నాకు మరింత ఉత్సాహాన్నిస్తాయి తప్ప నన్ను వెనక్కి తగ్గించలేవు. 1991లో ప్రారంభించిన హెరిటేజ్ సంస్థ కూడా నది పోరంబోకు స్థలంలోనే ఉందనే విషయాన్ని మర్చిపోవద్దు" అని భూమన గట్టి హెచ్చరికలు జారీ చేశారు.ం

## వర్షాలు, వరదలతో అసోం విలవిల
### - 41కి చేరిన మృతుల సంఖ్య

ఢిల్లీ,: అసోంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర వినాశనాన్ని సృష్టిస్తున్నాయి. నదులన్నీ ఉగ్రరూపం దాల్చి ప్రమాద హెచ్చరిక స్థాయిలను దాటి ప్రవహిస్తుండటంతో రాష్ట్రంలో వరద పరిస్థితి అత్యంత విషమంగా మారింది. వేలాది మంది ఇళ్లను వదిలి దిక్కుతోచని స్థితిలో చిక్కుకుపోయారు. అసోం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం... గడిచిన 24 గంటల్లోనే నలుగురు చిన్నారులతో సహా 10 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో వరదల కారణంగా సంభవించిన మొత్తం మరణాల సంఖ్య 41కి చేరుకుంది. తాజా మరణాల్లో శివసాగర్ జిల్లాలో ముగ్గురు, జోర్హాట్‌లో ముగ్గురు, చరైడియో జిల్లాలో ఇద్దరు, ధేమాజీ, కర్బీ అంగ్లాంగ్ జిల్లాల్లో ఒకరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. వీరితో పాటు మరో ముగ్గురు పురుషులు, ముగ్గురు మహిళలు సహా మొత్తం ఆరుగురు వరద నీటిలో కొట్టుకుపోయి గల్లంతయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లోని 40 రెవెన్యూ సర్కిళ్ల పరిధిలోని దాదాపు 939 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. మొత్తం 6.53 లక్షలకు పైగా ప్రజలు ఈ వరదల దాటికి తీవ్రంగా ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర నదితో పాటు దాని ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. నంగ్లామురాఘాట్ వద్ద 'దిసాంగ్' నది తన ఆల్-టైమ్ రికార్డు స్థాయి ప్రమాదకర మట్టాన్ని దాటి ప్రవహిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అలాగే బుర్హిదిహింగ్, దిఖౌ, ధన్సిరి, కుషియారా నదులు కూడా ప్రమాదకర హెచ్చరిక స్థాయిలను దాటి దిగువ ప్రాంతాలను ముంచెత్తుతున్నాయి. బాధిత జిల్లాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 487 రిలీఫ్ క్యాంపులు, పంపిణీ కేంద్రాలలో దాదాపు 3.13 లక్షల మంది ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు 1.38 లక్షలకు పైగా మూగజీవాలు కూడా ఈ వరదల వల్ల ప్రభావితమయ్యాయి. ఇండియన్ ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, వాయుసేన, ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ బృందాలు రంగంలోకి దిగి ఒక్కరోజే 8,400 మందికి పైగా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. వరద ధాటికి 53 రోడ్లు, 6 కట్టలు పూర్తిగా ధ్వంసమై రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది.

## ప్రమాదం కేసులో కొడుకు ఉంటే...
### తండ్రిని అరెస్ట్ చేస్తారా?: వరుదు కల్యాణి

అమరావతి,: మాజీ మంత్రి, వైసీపీ నేత సీదిరి అప్పలరాజు అరెస్ట్ పూర్తిగా చంద్రబాబు ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమేనని వైసీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కల్యాణి ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నారనే ఒకే ఒక్క కారణంతో ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పాలన హిట్లర్, గడాఫీలను మించిపోయిందని... పోలీసు వ్యవస్థను తమ సొంత శాఖలా వాడుకుంటున్నారని విమర్శించారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన కేసులో కుమారుడు ఉంటే, తండ్రిని అరెస్ట్ చేయడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ప్రమాదాన్ని హత్య కేసుగా మార్చి నమోదు చేయడాన్ని కోర్టు కూడా తప్పుపట్టడంతో మళ్లీ సెక్షన్లు మార్చారని, ఇది ప్రభుత్వ దివాలాకోరుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వరుసగా బీసీ నాయకులనే లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని కల్యాణి ఆరోపించారు. జోగి రమేశ్, కారుమూరి నాగేశ్వరరావు, రమేశ్ యాదవ్, సీదిరి అప్పలరాజు... ఇలా బీసీ నేతలను ఎదుగనీయకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని, త్వరలోనే బలహీన వర్గాలన్నీ ఏకమై ఈ ప్రభుత్వానికి గట్టి సమాధానం చెబుతాయని హెచ్చరించారు. గుంటూరులో మహిళపై జరిగిన దారుణం, సినీనటి జత్వానీ కేసుల్లో ప్రభుత్వం తీవ్రంగా ఇరుక్కుపోవడంతో... ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ అరెస్టుల నాటకం ఆడుతున్నారని విమర్శించారు. విశాఖలో ఆరుగురు మత్స్యకారుల గల్లంతుపై సీదిరి అప్పలరాజు గట్టిగా నిలదీశారనే ఆయనపై కక్ష కట్టారని తెలిపారు. గతంలో కందుకూరు, గుంటూరులో చంద్రబాబు సభల వద్ద అమాయకులు చనిపోతే చంద్రబాబును ఎందుకు అరెస్ట్ చేయలేదని, టీడీపీ నేతల పిల్లలు తప్పులు చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నడుస్తున్న తీరు చూసి పారిశ్రామికవేత్తలు భయపడి వెనక్కి వెళ్లిపోతున్నారని ఆమె వ్యాఖ్యానించారు.ం

## మరో పోరాటానికి వైఎస్సార్‌సీపీ సిద్ధం

తాడేపల్లి: ప్రజలకు అండగా నిలిచి వారి సమస్యలపై నిరంతరం వైఎస్సార్‌సీపీ పోరాడుతుంది. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, అక్రమాలపై పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉన్నారు. అమరావతి దోపిడీ నుంచి డీఎస్సీ అక్రమాల వరకూ అన్నింటినీ ప్రజల ముందు పెట్టి వైఎస్సార్‌సీపీ ప్రశ్నిస్తోంది. ఈ క్రమంలో మరో పోరాటానికి వైఎస్సార్‌సీపీ సిద్ధమైంది. 28న అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిరసన ప్రదర్శనలు చేపట్టనుంది. పార్టీ యువత, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసనలు నిర్వహించనుంది. డీఎస్సీ అక్రమాలు, నీట్ పరీక్షలో జరిగిన తప్పులు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ నిరసనలు నిర్వహించనుంది. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా మాట్లాడుతూ.. యువతను చంద్రబాబు తీవ్రంగా మోసం చేశారని మండిపడ్డారు. "రాష్ట్రంలో కోటిమంది యూత్ ఉన్నారని చంద్రబాబు చెప్తున్నారు. ఉద్యోగం వచ్చేంత వరకు వారికి నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఇప్పటికే రూ.72 వేల కోట్ల బకాయి పడ్డారు. డీఎస్సీలో భారీగా జరిగిన అక్రమాలను సాక్ష్యాలతో బయటపెట్టాం. అయినా చంద్రబాబు పట్టించుకోవటం లేదు. బంగ్లాదేశ్‌లో యువత తిరగపడితే ఏం జరిగిందో చంద్రబాబు గుర్తుంచుకోవాలి" అని ఆయన హెచ్చరించారు. "ఢిల్లీలో యువత చేస్తున్న ఆందోళనలు ఎలా ఉన్నాయో చూడండి. చంద్రబాబు యువత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలి. నీట్ పేపర్ లీక్ తో లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ చేయాలి. నీట్ తప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరాటం చేస్తాం. 28న జిల్లా కేంద్రాల్లో యూత్, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ర్యాలీలు చేస్తాం" అని జక్కంపూడి రాజా తెలిపారు. స్టూడెంట్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవిచంద్ర మాట్లాడుతూ.. డీఎస్సీలో పారదర్శకత లేదని.. మొదటి ర్యాంకు వచ్చిన వారికి ఉద్యోగం ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. మెరిట్, రిజర్వేషన్, స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయి. స్పోర్ట్స్ కోటా వారు డీఎస్సీ పరీక్షలు రావాల్సిన పనిలేదని జీవో ఇచ్చారు. బంగారు పతకం సాధించిన దుర్గయ్యకు ఎందుకు ఉద్యోగం ఇవ్వలేదు?. డీఎస్సీలో అన్నీ అక్రమాలే. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని కారణంగా విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారు. రూ.9 వేల కోట్లపైనే బకాయిలు పడ్డారు" అని రవిచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏపీ కేబినెట్ సమావేశం..
## నేతన్న భరోసాకు ఆమోదం,
## ఉద్యోగాల భర్తీపై ఉపసంఘం

మొదటి పేజి తరువాయి

ఇక, 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై మరింత లోతుగా అధ్యయనం చేసి, నివేదిక సమర్పించాలని మంత్రివర్గ ఉపసంఘాన్ని సీఎం ఆదేశించారు. ఉపసంఘం నివేదిక అందిన తర్వాత, తదుపరి కేబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. భోగాపురం విమానాశ్రయం పనుల పురోగతిపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. దీంతో పాటు పలు ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. నేరడి బ్యారేజ్ నిర్మాణానికి రూ. 641.10 కోట్లు, హెచ్ఎన్ఎస్ ఎస్ఎస్ ఫేజ్-2 పనులకు పెరిగిన అంచనా వ్యయం రూ. 312 కోట్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పుష్కరాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల కోసం రూ. 50 కోట్లు మంజూరు చేశారు. ఇతర ముఖ్య నిర్ణయాలలో భాగంగా, వెదుళ్లపల్లిలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఆమోదముద్ర వేశారు. శ్రీకాకుళంలో బ్రహ్మకుమారీస్ సంస్థకు మున్సిపల్ స్థల లీజును కొనసాగించేందుకు అంగీకరించారు. అలాగే, ఏపీ మార్క్‌ఫెడ్‌కు సెంట్రల్ బ్యాంక్ నుంచి రూ. 300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయించారు. విష్ణు ఉమెన్స్ యూనివర్సిటీ, చలపతి యూనివర్సిటీలను ప్రైవేట్ యూనివర్సిటీల జాబితాలో చేర్చే ఆర్డినెన్స్‌పైనా చర్చించారు.

### పెట్రోల్‌లో 20 శాతానికి మించి ఇథనాల్..? కేంద్రం క్లారిటీ ఇదిగో!



ఢిల్లీ,: పెట్రోల్‌లో ప్రస్తుతం అమల్లో ఉన్న 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని మరింత పెంచే అంశంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై భవిష్యత్తులో నిర్ణయం తీసుకునే ముందు శాస్త్రీయ అధ్యయనాలు, సాంకేతిక పరిశీలనలు, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపింది. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజవాయు శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఆటోమొబైల్ తయారీ సంస్థలు, చమురు మార్కెటింగ్ కంపెనీలు, పరిశోధనా సంస్థలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే తదుపరి నిర్ణయం ఉంటుందని పేర్కొన్నారు. 85 శాతం ఇథనాల్, 15 శాతం పెట్రోల్‌తో కూడిన 'ఈ85' ఇంధనాన్ని కేవలం ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాల కోసం మాత్రమే ప్రవేశపెట్టామని, ఇది దేశవ్యాప్తంగా పెట్రోల్‌లో ఇథనాల్ శాతాన్ని పెంచినట్లు కాదని మంత్రి వివరణ ఇచ్చారు. భారత్‌లో ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమాన్ని నీతి ఆయోగ్, ఏఆర్ఏఐ, సియామ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం, చమురు సంస్థలు తదితర సంస్థల సలహాలతో శాస్త్రీయంగా అమలు చేస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా 20 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకుపైగా పెట్రోల్ కార్లు 'ఈ20' ఇంధనాన్ని వినియోగిస్తున్నప్పటికీ, ఇథనాల్ కారణంగా ఇంజిన్ దెబ్బతిన్నట్లు లేదా అసాధారణ సమస్యలు తలెత్తినట్లు ఎలాంటి నిర్ధారిత ఆధారాలు లేవని కేంద్రం వెల్లడించింది. వాహన తయారీ సంస్థలు కూడా ఈ20 వాడుతున్న వాహనాలకు వారంటీ కొనసాగిస్తున్నాయని పేర్కొంది. ఈ20 ఇంధనం వల్ల కొంతమంది పాత వాహనాల్లో ఇంధన సామర్థ్యం 3 నుంచి 5 శాతం వరకు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, మెరుగైన దహన ప్రక్రియ, తక్కువ కాలుష్యం, మంచి యాక్సిలరేషన్ వంటి ప్రయోజనాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఇథనాల్ మిశ్రమ కార్యక్రమం వల్ల ఇప్పటివరకు రూ.1.97 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా కావడంతో పాటు 316 లక్షల మెట్రిక్ టన్నుల ముడి చమురు దిగుమతులు తగ్గాయని తెలిపారు. 952 లక్షల మెట్రిక్ టన్నుల కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో పాటు రైతులకు రూ.1.66 లక్షల కోట్లకు పైగా ఆదాయం చేరిందని కేంద్రం వెల్లడించింది.

## తిరుమలను రాజకీయం చేయొద్దు
### వైసీపీపై భాను ప్రకాశ్ రెడ్డి ధ్వజం



అమరావతి,: పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలను రాజకీయావసరాలకు వేదికగా మార్చవద్దని టీటీడీ బోర్డు సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని, ఆలయ వ్యవహారాలను తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దని వైసీపీ నేతలకు గట్టి హితవు పలికారు. ఢిల్లీ వేదికగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తిరుమల ఘాట్ రోడ్డులో చోరీకి గురైన ఆంజనేయస్వామి విగ్రహాన్ని పోలీసులు 24 గంటల్లోనే రికవరీ చేశారని, వెంటనే దాన్ని పునఃప్రతిష్ఠించామని తెలిపారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలపై దాడులు జరిగాయని భానుప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. కానీ, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో దేవాలయాల పరిపాలన అత్యంత పారదర్శకంగా, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా సాగుతోందని వెల్లడించారు. తిరుమల టీటీడీ నిధుల మళ్లింపుపై ప్రశ్నిస్తూ, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడేముందు తగిన ఆధారాలతో మాట్లాడాలని సవాల్ విసిరారు. ఆలయ పాలన లేదా మరే ఇతర అంశంపై అయినా తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని భానుప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమే ధ్యేయంగా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా వైసీపీ నాయకులకు హితవు పలికారు.

## ప్రపంచ అనిశ్చితుల మధ్యా
### భారత్ బలంగా ముందుకు సాగుతోంది: ఆర్‌బీఐ

ఢిల్లీ,: ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ.. భారత్ ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా కొనసాగుతోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పేర్కొంది. జూన్ వరకు దేశ ఆర్థిక కార్యకలాపాల్లో వృద్ధి కొనసాగిందని, పారిశ్రామిక, సేవారంగాల పనితీరు బలంగానే ఉందని జులై బులెటిన్‌లో వెల్లడించింది. నైరుతి రుతుపవనాలు కొన్ని ప్రాంతాల్లో అసమానంగా కురుస్తున్నప్పటికీ.. తగినన్ని ఆహార ధాన్య నిల్వలు ఉండటంతో ఆహార ద్రవ్యోల్బణంపై ప్రభావం పరిమితంగానే ఉండొచ్చని తెలిపింది. 2026-27 తొలి త్రైమాసికంలో ఎగుమతులు, దిగుమతులు గణనీయంగా పెరగడంతో విదేశీ వాణిజ్యం బలంగా కొనసాగుతోందని పేర్కొంది. ఇటీవల అమల్లోకి వచ్చిన భారత్-బ్రిటన్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం, ఇతర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల్లో పురోగతి దీనికి మరింత ఊతమివ్వొచ్చని అంచనా వేసింది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ), విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పీఐ) పెరగడం దేశ ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసం తిరిగి బలపడుతున్న సంకేతమని ఆర్‌బీఐ పేర్కొంది. జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగినా, ప్రధాన ఇన్‌ఫ్లేషన్ మాత్రం దిగువ స్థాయిలోనే ఉందని వెల్లడించింది. దేశీయ డిమాండ్, పారిశ్రామిక, సేవారంగాల స్థిరమైన పనితీరు కారణంగా ప్రపంచ సవాళ్లను భారత్ సమర్థంగా ఎదుర్కొంటోందని, విదేశీ రంగానికి సంబంధించిన కీలక సూచీలు కూడా స్థిరంగా ఉన్నాయని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

## రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో రాణించేందుకు కృషి చేయాలి.

- జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడుఎస్. వి. శివరాజ్.



కర్నూల్( స్పోర్ట్స్ న్యూస్)శివసూర్య, జూలై 23: కర్నూలు పట్టణంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా మైదానంలో బుధవారం రోజున నిర్వహించిన కర్నూల్ జిల్లా స్థాయి యోగాసన పోటీల ముగింపు కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా కర్నూలు జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.వి. శివరాజ్ హాజరయ్యారు. పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారుల అభినందన అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ యోగాసన క్రీడను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు గుర్తించారని , ప్రతిభగల క్రీడాకారులకు ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిక పోటీలకు అబ్జర్వర్ గా విచ్చేసిన బాలసుబ్రమణ్యం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నిత్యం యోగ సాధన చేయాలని ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగుపడుతుందని ప్రపంచమంతా యోగ వైపు ఆకర్షితులవుతున్నారు . కర్నూలు లో రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు నిర్వహించేందుకు వేదిక సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. త్వరలో జరగబోయే అమరావతి లీగ్ యోగాసన పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. విజేతల వివరాలు తెలియజేస్తూ అండర్ 14 బాలుర భాగంలో ట్రెడిషనల్ విభాగంలో ప్రథమ స్థానం ఎన్.జనార్ధన్ మణిరత్నం ద్వితీయ స్థానం ప్రణీత్ రెడ్డి మూడవ స్థానం శశికాంత్. ట్రెడిషనల్ బాలికల విభాగంలో డి.సుహానా, బి. మౌనిక,బి.తన్వి శ్రీ, అండర్ 17 బాలుర విభాగంలో ట్రెడిషనల్ ఈవెంట్లో సుదర్శన్, పీ.జాకీర్,రితీష్ గౌడ్. అండర్ 17 బాలికల విభాగంలో ట్రెడిషనల్ ఈవెంట్లో ఎస్. ఫరీదా బేగం,సుమిత్ర,ఎస్.పర్వీన్. ఆర్టిస్ట్ ఫెయిర్ ఈవెంట్లో అండర్ 14 బాయ్స్ విభాగంలో పి.గుణవర్ధన్,పి.ధీరజ్ కుమార్ 18 శీ 28 ట్రెడిషనల్ బాలుర విభాగంలో ఎం.అనిరుద్ పి.ధీరజ్, కేశవ నాయుడు నిలిచినట్లు తెలియజేస్తూ వీరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దయ్య , ఉపాధ్యక్షులు ఉపేంద్ర తోపాటు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు గీత, చిట్టి బాయ్, దేవమణి, సునంద, సునీల్, అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నట్లు తెలిపారు.

## ఆగిన బాయ్స్ టాయిలెట్ల పనులకు మోక్షం



మెళియాపుట్టి, శివ సూర్య జులై 23: మెళియాపుట్టి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న బాలుర టాయిలెట్ల రూమ్స్ సమస్యకు నేడు కూటమి ప్రభుత్వంలో పరిష్కారం జరిగింది. వివరాలకు వెళ్తే.... పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు అనుమతితో మెళియాపుట్టి మండలంలో పలు పాఠశాలలో అర్ధాంతరంగా ఆగిపోయిన టాయిలెట్స్ పనులకు మోక్షం కలిగింది. 2019-20 సంవత్సరంలో పాఠశాలలో బాయ్స్ టాయిలెట్ల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ, నిధుల కొరత కారణంగా నిర్మాణం పనులకు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో పాఠశాలలో చదువుతున్న బాలురు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి ఎస్ ఆర్ వి. మహాలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే తక్షణమే స్పందిస్తూ, సర్వ శిక్షా అభియాన్ అధికారులతో మాట్లాడి నిలిచిపోయిన నిర్మాణ పనులకు అవసరమైన నిధులను మంజూరు చేయించి పనులు పునఃప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మహాలక్ష్మితో పాటు శ్రీకాకుళం టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యనిర్వహణ కార్యదర్శి అనపాన రాజశేఖర్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బురగాన చిన్నబాబు, మండల ఐ-టీడీపీ అధ్యక్షులు దుక్క శంకర్ రెడ్డి, నాయకులు బసవ ధనుంజయ, పట్నాన రాము రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



మెళియాపుట్టి, శివ సూర్య జూలై 23: మెళియాపుట్టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో నరసింహా ప్రసాద్ పండా గురువారం పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, మెనూ అమలు తదితర అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో ఆయనతోపాటు మండల విద్యాశాఖ అధికారి ఎస్ దేవేంద్రరావు, డిప్యూటీ ఎం పి డి ఓ అప్పయ్య, పంచాయతీ కార్యదర్శి కిషోర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 641కోట్ల రూపాయలతో నెరడి బ్యారేజీ నిర్మాణ పనులు



మెళియాపుట్టి, శివ సూర్య జులై 23 : నెరడి బ్యారేజీ నిర్మాణానికి రూ.641 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం పాతపట్నం ప్రజల చిరకాల స్వప్నం సాకారం దిశగా చారిత్రాత్మక అడుగు వేస్తుందని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం నియోజకవర్గ రైతాంగం, ప్రజలు ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నెరడి బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర కేబినెట్ రూ.641 కోట్ల నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ..., శ్రీకాకుళం జిల్లాలోని వెనుకబడిన కరువు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు, త్రాగునీటి అవసరాలను తీర్చే అత్యంత కీలక ప్రాజెక్టుగా నెరడి బ్యారేజీ నిలుస్తుందన్నారు. వంశధార ప్రాజెక్టు రెండో దశలో భాగంగా ఈ బ్యారేజీ నిర్మాణం ద్వారా జిల్లాలో వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాలు పెరిగి రైతులకు, ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరుతుందన్నారు.నెరడి బ్యారేజీ నిర్మాణంలో గతంలో ఏర్పడిన న్యాయపరమైన,అంతర్రాష్ట్ర వివాదాలను అధిగమించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. అప్పటి జిల్లా మంత్రిగా, ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడు , ట్రిబ్యునల్ ముందు రాష్ట్ర వాదనలను సమర్థవంతంగా వినిపించేందుకు చేసిన కృషి ఫలితంగానే 2017లో వంశధార జల వివాదాల ట్రిబ్యునల్ ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో కేంద్ర ప్రభుత్వంపై నిరంతర ఒత్తిడి తీసుకురావడంతో, 2026 మార్చి 30న ట్రిబ్యునల్ తీర్పును కేంద్ర ప్రభుత్వం గెజిట్‌లో ప్రకటించడం రాష్ట్రానికి గొప్ప విజయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్ రూ.641 కోట్ల నిధులు మంజూరు చేయడం ద్వారా నెరడి బ్యారేజీ నిర్మాణానికి మార్గం పూర్తిగా సుగమమైందని, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెండేళ్లలోనే నెరడి బ్యారేజీ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఇచ్చిన హామీ పాతపట్నం ప్రజలకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు కి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కి పాతపట్నం నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.నెరడి బ్యారేజీ పూర్తయితే పాతపట్నం నియోజకవర్గంతో పాటు శ్రీకాకుళం జిల్లాలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి లభించి, రైతుల ఆర్థికాభివృద్ధికి ఇది మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మాచర్ల గ్రామంలో హరితహారం.



గట్టు (శివసూర్య) గట్టు మండలం మాచర్ల గ్రామ సర్పంచ్ బి వజ్రమ్మ, ఎంపీడీవో చెన్నయ్య కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ వజ్రమ్మ మాట్లాడుతూ, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమలో భాగంగా, మొక్కల అవశ్యకత గురించి, అలాగే మానవాళికి చెట్ల ఉపయోగం అవసరం గురించి తెలియజేశారు. విద్యార్థులకుచెట్ల పెంపకం, గురించి ప్రధానోపాధ్యాయులు ప్రతినిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వనమహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో చెన్నయ్య కి ధన్యవాదాలు తెలియజేశారు. మాచర్ల గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గ్రామంగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకుందామని వివరించారు.అలాగే పంచాయతీ ఇంటింటికి ఆరు మొక్కలను ఇస్తుంది. వాటిని నాటి పెంచి పరిరక్షించవలసిందిగా మాచర్ల గ్రామ ప్రజలను కోరారు.కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేష్, ఉప సర్పంచ్ పెద్దింటి సుదర్శన్, పంచాయతి సెక్రటరీ ముని నాయక్, కనికె మౌలాలి, కాంట్రాక్టర్ బి లోకేష్,జి ఏసు రాజు బండారి డానియల్ శివరాజు తదితరులు పాల్గొన్నారు.

## : ప్రధాని ఇంటి ముందు రాహుల్ గాంధీ దర్న చేయడం హ్య?యమైన చర్య.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ా.రామచంద్రారెడ్డి.

ప్రజాస్వామ్యం ముసుగులో కాంగ్రెస్ విధ్వంసాలు.

రాష్టంలో ప్రతిపక్షాల గొంతు నొక్కడమే ధ్యేయమా?.

విద్యార్థుల కోసం కాదు కాక్రోచ్ పార్టీకి పోటీగా కాంగ్రెస్ పార్టీ నిరసన చేస్తుంది.

విద్యార్థుల నిరసనలో పేరుతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారు.



అయిజ (శివసూర్య ) పట్టణ మండల అధ్యక్షులు తెలుగు నర్సింహ, గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని పాతబస్టాండ్ దగ్గర కేంద్ర ప్రభుత్వ విధానాలు మరియు దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని నిరసన తెలిపారు.పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోడీ పై ప్రతిపక్ష పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నారు. కాంగ్రెస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం విద్యార్థులను రెచ్చగొట్టి ప్రధాని ఇంటి ముందు ఆందోళనకు దిగారనిమండిపడ్డారు.గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు చేసినా బిజెపి పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయాలను సహించబోమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాదన్న,కంపాటి భగత్ రెడ్డి, తూముకుంట అంజి,లక్ష్మణ్ గౌడ్,ఖుషీ,మహేష్,భీమన్న,వర్మ,శ్రీకాంత్ తదితరులు పాలుగొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలో గ్రామాల వారీగా దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్యాత్మిక చైతన్య యాత్ర

గద్వాల, జూలై 23: జోగులాంబ గద్వాల జిల్లాలో దూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. సంఘం జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు ఆధ్వర్యంలో, రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ మార్గదర్శకత్వంలో ప్రతి మూడు రోజులకు ఒకసారి జిల్లాలోని వివిధ గ్రామాలను సందర్శిస్తూ సనాతన ధర్మ ఆ ధ్యాత్మిక ప్రసంగాలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఇప్పటివరకు సుమారు 30 గ్రామాల్లో పర్యటించిన సంఘం ప్రతినిధులు ఆయా గ్రామాల ఆలయాలను సందర్శించి అర్చకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాల పరిశుభ్రత, నిత్య పూజా విధానాల ప్రాముఖ్యత, ఆధ్యాత్మిక విలువలు, సనాతన ధర్మ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.అలాగే గ్రామస్థులతో ప్రత్యక్షంగా మమేకమై సనాతన ధర్మ విశిష్టతను వివరిస్తూ ధార్మిక చైతన్యాన్ని పెంపొందించేలా సందేశాలు అందిస్తున్నారు. ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా మరింత అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిస్తున్నారు.ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులు ఆయా గ్రామాల అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సంఘం చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను అభినందిస్తున్నారు.

## డీ.డీ.ఎన్.ఎస్.ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణ హనుమాన్ చాలీసా



ఐజ, శివసూర్య జూన్ 23. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు



శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి వెంకటేశ్వర రెడ్డిని ఘనంగా సత్కరించిన డి.డి.ఎన్.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల,శివసూర్య జూలై 23. జోగులాంబ గద్వాల జిల్లా వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డిని వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సప్తాహ భాగవత మహాయజ్ఞం, ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా డి.డి.ఎన్.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో వెంకటేశ్వర రెడ్డి చేపడుతున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. భక్తి, ధర్మం, సనాతన సంస్కృతి పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను సన్మార్గంలో నడిపించాలని వెంకటేశ్వర రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం నాయకులు, భక్తులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా మగ బ్లడ్ క్యాంప్ పోస్టర్ ఆవిష్కరించిన

ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నియోజవర్గ ఇన్చార్జ్ దొడ్డికర్ల సువర్ణ రాజు

గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి జులై ) జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకొనిదేవరపల్లి లో ఆగస్టు 30వ తేదీ, ఆదివారం రోజున "మెగా బ్లడ్ క్యాంప్" నిర్వహించాలని దేవరపల్లి జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు కొండపల్లి రమేష్ మరియు గ్రామ కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకోవడం జరిగింది.కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నల్లజర్ల మండలంలోని టిడిపి ప్రచార కార్యాలయంలో గౌరవ గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు గోపాలపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు , నియోజకవర్గ నాయకులు, మండల నాయకుల సమక్షంలో బ్లడ్ డొనేషన్ సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంకటరాజు మాట్లాడుతూ సుమారు 200 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి, గౌరవ ఉప ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా రెడ్ క్రాస్ వారికి అందించడానికి తీసుకున్న ఈ నిర్ణయం చాలా సాహసోపేతమైనది, ప్రశంసనీయమైనది అని తెలిపారు.ఎంతోమంది పేద వర్గాల వారు అత్యవసర సమయాల్లో రక్తానికి ఉన్న డిమాండ్‌ను బట్టి కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న

# కళ్యాణదుర్గం బస్టాండ్లో నలుగురి ప్రయాణికుల సెల్ ఫోన్లు చోరీ



కళ్యాణదుర్గం గోవింద జులై 23కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్లో బుధవారం ఏకంగా నలుగురి ప్రయాణికుల సెల్ఫోన్లను దొంగలు అపహరించారు. కుందుర్పి, అనంతపురం, రాయదుర్గం, సెట్టూరు మండలాలకు చెందిన సూరి, రమేశ్, హరి, ప్రసాద్ అనే ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్కు వెళ్లారు. వారి సొంత ఊర్లకు వెళ్లడానికి బస్సులు ఎక్కుతున్న సమయంలో సెల్ ఫోన్లు అపహరించారు. గంట వ్యవధిలోనే నలుగురు ప్రయాణికుల సెల్ఫోన్లు చోరీకి గురయ్యాయి.

# గెజిటెడ్ సంతకానికి గంటల నిరీక్షణ..!

పధాన అంశాలు:



కళ్యాణదుర్గం గోవిందు జులై 23 1. సమస్య ఏంటి? ఆధార్ కార్డుల్లో పేరు సవరణ, చిరునామా మార్పు వంటి పనులకు అవసరమైన గెజిటెడ్ అధికారి సంతకం కోసం ప్రజలు కుందుర్పి మండల తహసీల్దార్ కార్యాలయానికి వస్తున్నారు. కానీ గంటల తరబడి వేచి చూసినా సేవలు అందడం లేదు. 2. ఎవరిపై ఆరోపణలు? డిప్యూటీ తహసీల్దార్ తిప్పేస్వామి పై ప్రజలు నేరుగా నిర్లక్ష్యం ఆరోపణలు చేస్తున్నారు. ఆయన వచ్చిన వారిని ఎక్కువసేపు వేచి ఉండాలని చెప్తున్నారని స్థానికులు చెప్తున్నారు. 3. నిరసన: ఎమ్మార్పీఎస్ నాయకుడు జాకీ మంగళవారం ఆధార్ సేవ కోసం వెళ్లి, గెజిటెడ్ సంతకం చేయబోనని చెప్పడంతో కార్యాలయంలోనే కింద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఫలితం లేకపోయింది. 4. ప్రజలు పడుతున్న ఇబ్బందులు:- పేద, మధ్యతరగతి ప్రజలు రోజువారీ కూలీ పనులు వదులుకుని వస్తున్నారు- ప్రయాణ ఖర్చులు ం సమయం వృధా ం మానసిక ఒత్తిడి- అధికారులు స్పందించడం లేదు5. ప్రజల డిమాండ్: "గంటల తరబడి వేచి చూసినా మా పని అవ్వడం లేదు. ఇది సాధారణ ప్రజలకు అన్యాయం. అధికారులపై చర్యలు తీసుకోవాలి" - బాధితుడు, కుందుర్పిఅధికారులు వెంటనే స్పందించి, సేవలు వేగంగా అందించాలని, బాధ్యత వహించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. విషయం: కుందుర్పి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలకు జరుగుతున్న ఇబ్బందులపై చర్యలు తీసుకోవాలని కోరుతూఅయ్యా,కుందుర్పి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గారి నిర్లక్ష్యం వల్ల ఆధార్ సేవల కోసం వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి ఉండి తిరిగి వెళ్తున్నారు. ఇది ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుంది. కావున వెంటనే విచారణ జరిపి, సేవలు వేగంగా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

# డాక్యుమెంట్ రైటర్స్ "పెన్ డౌన్" కు జె ఎ సి మద్దతు

జిఓ.ఎంఎస్.ఎన్ఓ:396 ను వెంటనే రద్దు చేయాలి - జేఏసీ చెలిమప్ప



కళ్యాణదుర్గం గోవిందు జులై 23 కళ్యాణదుర్గం: డాక్యుమెంట్ రైటర్స్ యొక్క ఉపాధిని దెబ్బతీసే జి.ఓ.ఎంఎస్.ఎన్ఓ. 396 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డాక్యుమెంట్ రైటర్స్ సంఘం చేపట్టిన "పెన్ డౌన్" నిరసన కార్యక్రమానికి ఎస్.సి ఎస్.టి జె ఎ సి తాలూకా అధ్యక్షులు జేఏసీ చెలిమప్ప సంపూర్ణ మద్దతు తెలిపారు.

**ఈ సందర్భంగా చెలిమప్ప మాట్లాడుతూ...**

396 అనేది పేద, మధ్యతరగతి ప్రజలకు, డాక్యుమెంట్ రైటర్స్ కుటుంబాలకు నేరుగా చేసే అన్యాయం. రిజిస్ట్రేషన్ ప్రక్రియను కార్పొరేట్ లకు,ఆర్.ఎస్.కె కేంద్రాలకు అప్పగించడం వల్ల సామాన్యుడి పని ఇంకా కష్టమవుతుంది. లంచాలు పెరుగుతాయి. ఒకవైపు ఎస్.సి ఎస్.టి లకు భూములు, ఇళ్లు ఇవ్వకుండా... రోవైపు బతుకుతెరువు ఉన్న వారి పొట్ట కొడితే ఎలా? ప్రభుత్వం వెంటనే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేయాలి. జె ఎ సి తరపున మేము డాక్యుమెంట్ రైటర్స్ ఉద్యమానికి అండగా ఉంటాం. అవసరమైతే కలిసి రోడ్డెక్కుతాం" అని అన్నారు.

**డిమాండ్:**

జి.ఓ.ఏంఎస్.ఎన్ఓ. 396 రద్దు చేయాలి. డాక్యుమెంట్ రైటర్స్ ఉపాధిని కాపాడాలి. జేఏసీ చెలిమప్ప ఎస్.సి ఎస్.టీ జె.ఎ.సి తాలూకా అధ్యక్షులు, కళ్యాణదుర్గంమధు జేఏసీ మండల అధ్యక్షుడు కూరాకులపల్లి గోపాల్ కంబదూరు మండల అధ్యక్షులుజేఏసీ నేతలు డ్రైవర్ సురేష్ రవణప్ప తదితరులు మద్దతు తెలిపిన వారిలో ఉండాలి

# ఏలూరు జిల్లాలో 56 మొబైల్ టవర్స్ ఏర్పాటు పూర్తి. ఏలూరు ఎంపీతో కేంద్ర మంత్రి.



ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై డిజిటల్ భారత్ నిధి పథకంతో మొబైల్ సిగ్నల్స్ సమస్యకు పరిష్కారం... గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో 2,058 4జి మొబైల్ టవర్ల ఏర్పాటు... ఏలూరు జిల్లాలో ఇప్పటికే 56 టవర్లు పూర్తి, మరిన్ని ఏర్పాటుకు హామీ... లోక్ సభలో ఏలూరు ఎంపీకి కేంద్ర మంత్రి సమాచారం.ఢిల్లీ/ డిజిటల్ భారత్ నిధి (డి బి ఎన్ ) పథకం కింద గత ఐదేళ్లలో ఏలూరు జిల్లాలో 56 4జి మొబైల్ టవర్లను ఏర్పాటు చేసినట్లు కేంద్ర కమ్యూనికేషన్లు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యంగా ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న మొబైల్ టవర్ల నిర్మాణ ప్రాజెక్టులు, వాటి వివరాలు కోరుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు బుధవారం లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా గుర్తించబడిన కవరేజ్ లేని గ్రామాలు/ప్రాంతాలలో 4జి మొబైల్ సేవలను అందించడానికి ప్రభుత్వం డిజిటల్ భారత్ నిధి (డి బి ఎన్ ) ద్వారా అనేక ప్రాజెక్టులు చేపట్టినట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని వివరించారు. ఇందులో భాగంగా గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో 2,058 టవర్ల ద్వారా 4,047 గ్రామాలలో 4జి సేవలు అందించగా, ప్రత్యేకించి ఏలూరు జిల్లాలో 56 టవర్ల ద్వారా 65 గ్రామాలు/ప్రాంతాలకు 4జి మొబైల్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మొబైల్ సిగ్నల్స్ సమస్య తీవ్రంగా ఉన్న దృష్ట్యా 175 మొబైల్ టవర్ల కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వద్ద ప్రతిపాదించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గుర్తుచేశారు. సిగ్నల్ నెట్ వర్క్, కనెక్టివిటీ సమస్యల వల్ల ఈ గవర్నెన్స్ సహా బ్యాంకింగ్ సేవలు మరియు ఇతర ప్రభుత్వ, ప్రజా అవసరాలు, గ్రామీణ అభివృద్ధి సేవలు ప్రభావితం అవుతున్న విషయాన్ని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రమంత్రికి వివరించారు. కొన్నిచోట్ల రోడ్డు సౌకర్యం లేకపోవడం, భూ కేటాయింపుల్లో జాప్యం, అటవీ వన్యప్రాణులు మరియు మార్గపు హక్కుల అనుమతులు మొదలైన కారణాలవల్ల కొన్ని ప్రాంతాల్లో పనులు ఆలస్యంగా నడుస్తున్నట్టు చెప్పిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , ఇటువంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

# ఢిల్లీలో జరిగిన రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్టులకు నిరసనగా రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ధర్నా




ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై 23 పీసీసీ ఆదేశానుసరం ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో స్థానిక వసంతమహల్ సెంటర్ నందు నిన్న ఢిల్లీ లో జరిగిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల అరెస్ట్ లకు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించటం జరిగినది ఈ సందర్భం గా రాజనాల మాట్లాడుతూ దేశంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అరాచకాలకు అద్దం పడుతుంది అని దేశం యువత, మరియు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేవిధం గా నీట్ ప్రశ్నపత్రాలను అనేకసార్లు లీక్ చేసిన పేపర్లతోనే పరీక్షలు నిర్వహించడం మోడీ నిరకుశత్వానికి ప్రతీక అని పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శాంతియుతంగా విద్యార్థుల భవిషత్ కోసం నరేంద్రమోడీ నివాసం వద్ద ధర్నా చేస్తుండగా ప్రజాస్వామ విరుద్ధం గా అరెస్ట్ చేయటం హ్య?యమైన చర్య అని త్వరలో మోడీ మూల్యం చెలించుకోక తప్పదని అని పేర్కొన్నారు .ఈ ధర్నా కార్యక్రమం లో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప సుబ్రహ్మణ్యం శర్మ, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ గౌడ రంగబాబు, దండుబోయిన చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ బ్లాక్ 2అధ్యక్షులు లంక రామ్మోహన్, బ్లాక్ 1అధ్యక్షులు చెక్క గుప్త, కిసాన్ సెల్ కొమ్మనా సాంబశివరావు, టౌన్ కాంగ్రెస్ యవ్వనం నాగేంద్ర , సాడే బాబూప్రసాద్, లాజర్, వేల్పుల వెంకటేశ్వరావు, సుంకర సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# నరేగా నిధులతో సీసీ రోడ్లను ప్రారంభించిన కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్





ఏలూరు జిల్లా ,కైకలూరు ,జులై 23 ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం కొట్టాడ పంచాయితీ రాజుల కొట్టాడ గ్రామములో నరేగా నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ . నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో పంట పొలాల వద్ద రైతులతో మాట్లాడిన అనంతరం ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,జులై 23 ) ఏలూరు, ఎల్నినో కారణంగా సాగునీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రైతులకు సూచించారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో బుధవారం పొలాల వద్ద నున్న రైతల వద్దకు వెళ్లి వారి సమస్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎల్నినో కారణంగా జిల్లాలో సాగు, త్రాగునీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నదని, జిల్లా యంత్రాంగం సాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాలిక రూపొందించి అమలు చేస్తున్నదని, అయినప్పటికీ అధిక నీటివినియోగ పంటల నుండి ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రయత్నించాలన్నారు. సాగునీటి లభ్యతపై సవివరంగా కలెక్టర్ రైతులకు తెలియజేసి, వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. సాగునీటి లభ్యత, ఆరుతడిపంటలపై రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయశాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని రామకృష్ణ మాన్యూర్ డిపోని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో యూరియా, డిఏపి ఎరువుల నిల్వలను తనిఖీ, రిజిస్టర్ లను పరిశీలించారు. ఎరువుల నిల్వలను దుకాణంలోని నోటీసు బోర్డులో తప్పనిసరిగా ప్రదర్శించాలన్నారు. యాప్ ద్వారా మాత్రమే రైతులకు ఎరువులను అందించాలన్నారు. ఎరువులను నిర్దేశించిన ధరలకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మినా, అక్రమంగా నిల్వ చేసి, బ్లాక్ మార్కెటింగ్ చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల జిల్లాలో ఎరువుల పంపిణీని పారదర్శకంగా చేపట్టామన్నారు. జూలై నెలలో యూరియా అవసరాలు 7089 మెట్రిక్ టన్నుల కాగా, 17 వేల 967 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాదులో ఉన్నాయని, అదేవిధంగా డిఏపి 3506 మెట్రిక్ టన్నులకు గాను 5044 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరతా లేదన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను ఏపిఏఐఎంఎస్ ద్వారా అందిస్తున్నామని, ఇప్పటివరకు 6197 మెట్రిక్ టన్నుల ఏరియా, 1712 మెట్రిక్ టన్నుల డిఏపి అందించామన్నారు. జిల్లాలో ఎరువుల అక్రమ నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ నియంత్రణకు ప్రత్యేక నిఘా పెట్టామన్నారు. ఇంతవరకు 174 ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి 11 దుకాణాల లైసెన్స్ లు రద్దు చేశామని, 4గురిపై 6ఏ కేసులు నమోదు చేసి, 71 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. 140. 24 లక్షల రూపాయల విలువైన స్టాక్ ను స్వాధీనం చేసుకున్నామన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, తహసీల్దార్ నజీముల్లాషా, ఎంపిడిఓ వాణి , ప్రభృతులు పాల్గొన్నారు.

# టీచరుగా మారి విద్యార్థులకు పాఠాలు చెప్పిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



ఏలూరు జిల్లా ,లింగపాలెం ,జులై 23విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక, వైజ్ఞానిక విషయాలను తెలియచెప్పి, భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం బుధవారం మండల పరిషత్తు పాఠశాల 4,5 తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పి, వారి నుండి సంతృప్తికరమైన సమాధానాలు రావడంతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం భవిత దివ్యాంగులు పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నతచదువులు చదవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలలో బోధన, విద్యార్థులు హాజరు, మౌళిక వసతులు, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర అంశాలు పక్కగా అమలు చెయ్యాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని, ప్రతి విద్యార్థి విద్యలో రాణించేలా ఉపాధ్యాయులు కృషిచెయ్యాలని సూచించారు. పాఠశాల ఉత్తీర్ణ శాతాన్ని మరింత పెంచేలా ఉపాధ్యాయులు కలసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలన్నారు. భవిత దివ్యాంగులు పాఠశాలను: జిల్లా కలెక్టరు సందర్శించారు. దివ్యాంగులు పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, వైద్య సేవలు, పునరావాస సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.సెల్విసెల్వి మాట్లాడుతూ దివ్యాంగులకు రాష్ట్రప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని, ప్రతి పథకం ప్రతి దివ్యాంగులకు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కొంతమంది దివ్యాంగులు పెన్షన్ రావడంలేదని నా దృష్టికి తీసుకువచ్చారని, పెన్షన్ మంజూరు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 1వ తరగతి నుండి 10వ తరగతి చదువుకునే 20 మంది దివ్యాంగులు ఉన్నారని, వారు ఉన్నత చదువులు చదువుకునే వరకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం అందిస్తుందని స్పష్టం చేశారు. క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ సేవలు అందించాలని, వారికి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, చింతలపూడి ఇఆర్వో వి.వి.యస్.శర్మ, తహశీల్దారు నజీముల్లాషా, యంపిడివో కె.వాణీ, ప్రధానోపాధ్యాయులు షేక్ సాజీధా బేగం, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాక యాత్ర పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీ సొంగా రోషన్ కుమార్




ఏలూరు జిల్లా ,జంగారెడ్డిగూడెం ,జులై 23భారత జాతీయ జెండా రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పింగళి వెంకయ్య 150వ జయంతి సందర్భంగా నిర్వహించనున్న 2 కిలోమీటర్ల త్రివర్ణ పతాక యాత్ర గోడ పోస్టర్ను గౌరవ చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆవిష్కరించారు. ఆదివారం, ఆగస్టు 2న జంగారెడ్డిగూడెం పట్టణంలోని బస్టాండ్ నుంచి హైస్కూల్ వరకు నిర్వహించనున్న ఈ త్రివర్ణ



పతాక యాత్రకు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతలపూడి నియోజకవర్గ ముఖ్య నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ఎమ్మెల్యే శ్రీ సొంగా రోషన్ కుమార్ ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతీయ జెండా రూపకర్త శ్రీ పింగళి వెంకయ్య సేవలను ప్రతి భారతీయుడు స్మరించుకోవాలని, యువతలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. త్రివర్ణ పతాక యాత్రలో ప్రజలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు, పొల్నాటి బాబ్జి, పరిమి సత్తిపండు, రాజన సత్యనారాయణ, దాకారపు కృష్ణ, మహంకాళి రామ్మోహన్, బొబ్బర రాజ్ పాల్, కుక్కల మాధవరావు, తాడికొండ సుధాకర్, ఆకుల రాకేష్, అన్నపురెడ్డి గంగాధర్, తూటికుంట రాము, వీరాంజనేయులు, సింహాద్రి రాంబాబు, గోవాడ సత్యనారాయణ, నులకాని చందు, యాతం సుదీర్, కర్పూరం వెంకన్న, విష్ణు, సొలస రవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ని అవమానపరిసిన వారికి

10 లక్షల రూపాయల జరిమానా విధించాలివారి కుటుంబంలో ఎవరైనా ఉద్యోగస్తులు ఉంటే వారిని

ధుల నుండి వెంటనే సస్పెండ్ చేయాలి అనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాలని కోరుతున్నాం. కీసర సర్కిల్



,జవహర్ నగర్ జులై 23 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి బిక్షపతి స్థానిక జవహర్ నగర్ బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం పై కూర్చొని అవమానపరిచిన అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పి అంబేద్కర్ కు పాలాభిషేకం చేసి నిరసనను తెలియజేస్తూ మరొకసారి ఎవరైనా అంబేద్కర్ పై ఆవంచిత వాక్యాలు చేయడం గాని అంబేద్కర్ కి అవమానం జరిగేలా ప్రయత్నించిన వారికి తమిళనాడులో తీసుకున్న నిర్ణయం ,తెలంగాణ ప్రభుత్వం కూడా నేరస్తునికి 10 లక్షల రూపాయల జరిమానా తన కుటుంబంలో ఎవరైతే ఉద్యోగస్తులు ఉన్నట్లయితే వారిని విధుల నుంచి తొలగించే నిర్ణయం తీసుకోవాలని జవహర్ నగర్ నాయకులు కార్యకర్తలు కుల సంఘాలు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కారింగుల శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ , రావులకోరు నరసింహ గౌడ్, మాజీ ఉపసర్పంచ్, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు, మండల సురేందర్, మొగలిపాక పరశురాములు, కల్లెపెల్లి సదానంద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బిఎస్పి పార్టీ నాయకులు బిర్రు యాకస్వామి , కొమ్ము ఇలా కాంత్ కలకోట ప్రభాకర్ సంగం కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు కొయ్యడ వెంకటేష్, మేడం స్వామి, ముక్క నరసింహ, బాబు జగ్జీవన్ రావ్ కమిటీ అధ్యక్షులు,గడిపే సునీల్ , నరేందర్ గండి నర్సయ్య, మాజికో ఆష్షన్, గండి రామచందర్, మాజీ కార్పొరేటర్,కళాకారులు గజ్జెల్లి రామచందర్, బండ కింది సింగారయ్య, దుర్గేష్ రామ్ నరసయ్య నరేందర్. తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమం లో పాల్గొన్నా వారందరికీ భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశలో అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని మహంకాళి భిక్షు కోరుతున్నారు,

# అవినీతి నిరోధక పోస్టర్ ఆవిష్కరణ - తహసీల్దార్ మురళి




అశ్వరావుపేట ఆర్సి/ జులై 23: దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయంలో నూతన తహసీల్దార్ మద్దినేని మురళి అవినీతి నిరోధక అవగాహన పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం పోస్టర్ను కార్యాలయం వెలుపల గోడపై ఏర్పాటు చేసి ప్రజల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, నిజాయితీతో కూడిన పరిపాలనకు ప్రతి ఉద్యోగి కట్టుబడి ఉండాలని సూచించారు. ప్రభుత్వ సేవలు పొందేందుకు ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా లంచం కోరినా లేదా అవినీతికి పాల్పడినా సంబంధిత అధికారులకు లేదా అవినీతి నిరోధక శాఖకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. అవినీతిని నిర్మూలించడం ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో అవినీతి నిరోధక చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ పోస్టర్ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# వర్షాల కోసం ప్రత్యేక పూజలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధిజులై 23జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం అమరవాయి గ్రామంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు వర్షాకాలం మొదలై 2 నెలలు అవుతున్నా మిరప, పత్తి పంటలకు వర్షం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.దీంతో గ్రామంలోని పూర్వపు ఆచారం ప్రకారం రైతు సంఘం ఆధ్వర్యంలో శాలి పైల్వాన్ దేవుడిని తోలుకొని వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. “శాలి పైల్వాన్ తాతను భక్తితో ప్రార్థిస్తే వర్షం కురుస్తుంది” అనేది గ్రామస్థుల నమ్మకం.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. హుస్సేన్, మాజీ ఎంపీటీసీ రోషన్న, మాజీ సర్పంచ్ కాంతారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు హుస్సేన్ పీర్, ఉప సర్పంచ్ బుచ్చన్న, రైతులు, గ్రామ పెద్దలు, వార్డు మెంబర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మేళ తాళాలతో దేవుడిని ఊరేగింపుగా తీసుకొచ్చి, గ్రామంలో మంచి వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ సుఖంగా ఉండాలని మొక్కులు చెల్లించారు.

# జోగుళాంబ గద్వాల్ పోలీస్

జోగుళాంబ గద్వాల్ జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ పురోగతిని సమీక్షించిన జిల్లా ఎస్పీ

బాలల భవిష్యత్తే లక్ష్యం... ఆపరేషన్ ముస్కాన్--12కు జిల్లాలో వేగం

జూలై 22 నాటికి 85 మంది చిన్నారుల రక్షణ -- 24 కేసుల నమోదు

బాల కార్మికులను పనిలో పెట్టుకునేవారిపై కఠిన చర్యలు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 23జోగుళాంబ గద్వాల్ జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా జూలై 1 నుంచి చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్--12 కార్యక్రమం పురోగతిని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్. సమీక్షించారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా నిర్వహించిన 12వ ఆపరేషన్ ముస్కాన్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా రెండు ప్రత్యేక పోలీసు బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ బృందాలతో పాటు మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ (ఐసిడిఎస్), చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కార్మిక శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గుర్తించిన బాలబాలికలను షెల్టర్ హోమ్‌లకు తరలిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు నమోదు చేస్తామని, 14 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న వారిని కౌన్సెలింగ్‌కు పిలుస్తామని తెలిపారు. బాలల భవిష్యత్తు పరిరక్షణే ఆపరేషన్ ముస్కాన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆపరేషన్ ముస్కాన్--12 లో 2026 జూలై 22 నాటికి జిల్లాలో పురోగతి: మొత్తం రక్షించిన చిన్నారులు -- 85 మంది (బాలురు 81, బాలికలు 4), రాష్ట్రానికి చెందిన పిల్లలు -- 67 మంది, ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు -- 18 మంది, నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు -- 24. ఈ గణాంకాలు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతూ గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, డీసీఆర్‌బీ సీఐ టాటా బాబు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సహదేవుడు, డీడబ్ల్యూఓ శాఖ అధికారి సునంద, డీసీపీఓ శాఖ నుంచి నరసింహనాయుడు, ఆర్డీఓ కార్యాలయం నుంచి డి.టి. విమోచన, డీఈఓ కార్యాలయం నుంచి జీసీడీఓ కర్రెప్ప, డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ జి. రాజు, డీఎల్ఓ కార్యాలయం నుంచి సీనియర్ అసిస్టెంట్ అబ్రహం, చైల్డ్ హెల్ప్‌లైన్--1098 కోఆర్డినేటర్ శివలీల, ఆపరేషన్ ముస్కాన్ బృందం ఎస్సైలు ఆర్. శేఖర్, సురేష్, డీసీఆర్‌బీ ఎస్సై సుకూర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చిన తిలక్



నారాయణపేట జూలై 23:దేశ స్వతంత్ర పోరాటానికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు బాలగంగాధర్ తిలక్ అని వక్తలు పేర్కొన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని వీరసావర్కర్ చౌరస్తాలో వి ఎచ్ పి,భజరంగ్ దల్ ఆధ్వర్యంలో గంగాధర్ తిలక్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ ఆయన శైలిలో దేశ ప్రజలను ఐక్యం చేసేందుకు గణేష్ ఉత్సవాలు ప్రారంభించారని తెలిపారు.ఐక్యతతో బ్రిటిష్ వారి పై పోరాటం చేసే స్ఫూర్తిని కలిగించారని అదే స్ఫూర్తితో స్వతంత్రం కోసం పోరాటం సాగించారని అన్నారు.ఆయన స్ఫూర్తి అందరికి ప్రేరణ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి,భజరంగ్ దల్,బిజెపి నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

కలెక్టర్ ప్రియాంక




నారాయణపేట జూలై 23:ఎల్ నినో వాతావరణ పరిస్థితులలో రైతులు వ్యవసాయ ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగా హన కలిగి ఉండాలని ఆమేరకు పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రం స్కిల్ డెవల ప్మెంట్ సెంటర్ లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా తయారు చేయబడ్డ ఎల్ నినో నేపథ్యంలో పంటల ప్రణాళికలు పుస్తకాన్నీ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు, వర్షాల పంపిణీలో అసమానతలు ఏర్పడే అవకాశం ఉందనీ. ఈ పరిస్థితుల్లో ప్రతి రైతు ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేపట్టడం అవసరం అన్నారు.

## రైతులకు సూచనలు:

వాతావరణ శాఖ విడుదల చేసే అంచనాలను ఎప్పటికప్పుడు గమనించి వ్యవసాయ పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. ఆలస్యంగా వర్షాలు వచ్చినట్లయితే తక్కువ కాలవ్యవధి గల మరియు కరువు తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ కి రైతులు తెలియచేయడం జరిగింది. వారి సమస్యలు విని, సమస్యలు పరిష్కరిస్తాం అని రైతులకు తెలియచేయడం జరిగింది.రైతు శాస్త్రవేత్త డాక్టర్ సత్య నారాయణ మాట్లాడుతూ వివిధ పంటలలో సస్య రక్షణ చర్యల గురించి, అలాగే ఎల్ నినో వాతావరణ పరిస్థితుల్లో రైతులు చెప్పుల్సిన చర్యల గురించి, నానో యూరియా నానో డి ఏ పి వాడకం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, , జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, శాస్త్రవేత్తలు ,గ్రోమోర్ అధికారి ఇతర అధికారులు, రైతులు మరియు గ్రోమోర్ కంపెనీ వారు పాల్గొన్నారు.

# ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత




నారాయణపేట జూలై 23:ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలోనారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని ఒక ప్రకటన తెలియజే శారు. ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవిస్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్ హవర్) లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్ ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ తెలిపారు.

# బిజెపి రాష్ట్ర చీఫ్ అరెస్టును ఖండించిన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



నారాయణపేట జూలై 23:కాంగ్రెస్ పార్టీ దేశంలో అరాచకం సృష్టిస్తున్నదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.ప్రధాని నరేంద్ర మోడీ గారి నివాసం వద్ద జరుగుతున్న అరాచకాన్ని ఖండిస్తూ, రాష్ట్రంలో శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావును ఇతర బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు.ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్య అని, ఒకవైపు ఢిల్లీలో ప్రజాస్వామ్యం ముసుగులో విధ్వంసాలు సృష్టిస్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి దుయ్యబట్టారు.పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తల ను ఎవరూ భయపెట్ట లేరనీ,కాంగ్రెస్ అప్రజాస్వా మిక, అరాచక విధానాలపై బిజెపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే ప్రజలే బుద్ధి చెబుతా రని హెచ్చరించారు.

# పట్టాలు ఇచ్చారు... భూములు ఇవ్వలేదు..

## వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు పి ఆంజనేయులు



నారాయణ పేట జులై 23: కృష్ణ మండల పరిధిలోని గుడెబల్లూరు గ్రామంలో 2005 సంవత్సరంలో ప్రభుత్వ పట్టా పొందిన దళితులకు,బీసీలకు సాగు చేసుకోవడానికి భూములు చూయించాలని కోరుతూ గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కృష్ణ తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పుంజనూర్ ఆంజనేయులు,గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం భూమిలేని పేదలను గుర్తించి పట్టాలు ఇవ్వడం జరిగింది కానీ భూములు చూయించడం మాత్రం ప్రభుత్వం మరిచిపోయిందని విమర్శించారు, గ్రామశివారులోగల సర్వే నెంబరు 348,374,342, 412 402 419సర్వే నెంబర్లు దాదాపు 50 మంది రైతులకు గాను భూమిలేని పేదలను గుర్తించి ప్రభుత్వం పట్టా సర్టిఫికెట్లు ఇచ్చింది, కొత్తపాసుపుస్తకాలు కూడా వచ్చాయి,దాదాపు 20 సంవత్సరాలు గడుస్తున్న పేదలకు భూములు చూపించాలని అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్న భూమి చూపించడం లేదని వారు ఆవేదన వ్యక్తము చేశారు, ఇప్పటికైనప్రభుత్వం రెవెన్యూ అధికారులు భూములు కొలత చేసి హద్దులు చూయించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీశైలం కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు భరత్,రైతుసంఘం నాయకులు వాకిటి వెంకటయ్య,దేవప్ప, రైతులు గిర్నీ శంక్రప్ప,గిర్నీ శివప్ప,రవి,సంజీవ్,బెబ్బిలి రామప్ప,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలి

డీఎస్పీ లింగయ్య




నారాయణ పేట జులై 23: పోలీసు ఉద్యోగం అత్యంత బాధ్యతాయుతమైనదని, ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది ప్రజల విశ్వాసాన్ని చూరగొనే విధంగా విధులు నిర్వహిస్తూ, బాధితులకు సత్వర, పారదర్శక సేవలు అందించాలని నారాయణపేట డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మాగనూర్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ నల్లపు లింగయ్య తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్‌లాల్, మాగనూర్ ఎస్సై అశోక్ బాబు పూల మొక్కను అందజేసి డీఎస్పీకి స్వాగతం పలికారు.ఈ తనిఖీలో భాగంగా డీఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్‌ను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం స్టేషన్‌లోని వివిధ రికార్డులు, జనరల్ డైరీ, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు పురోగతి, సీజ్ ప్రాపర్టీ, ఆయుధాల నిర్వహణ, సిబ్బంది పనితీరు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమైన డీఎస్పీ, ప్రజల ఫిర్యాదుల ను వేగంగా స్వీకరించి, చట్టబద్ధంగా,పారదర్శకంగా పరిష్కరించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మర్యాదపూర్వకంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించి పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని అన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రణ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా కఠినంగావ్యవహరించాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఆధునిక విధానాలను అమలు చేస్తూ, నేరాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ యూనిఫామ్‌ను నిబంధనలకు అనుగుణంగా ధరించి, నీట్ టర్నౌట్, క్రమశిక్షణ, సమయపాలనను పాటించాలని, ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సిబ్బందికి విధి నిర్వహణలో లేదా వ్యక్తిగతంగా ఎదురయ్యే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా డీఎస్పీ నల్లపు లింగయ్య పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు.ఈ తనిఖీలో మక్తల్ సీఐ రామ్‌లాల్, మాగనూర్ ఎస్సై అశోక్ బాబు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి. సిపిఐ ఎం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. నీట్ పేపర్ లీకేజీ పై ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం ఖండిస్తున్నామని దీనికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద సిపిఐ ఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ ఎం రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ విషయంలో చలో పార్లమెంటు సందర్భంగా విద్యార్థులపై పోలీసుల చర్యను ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 152 పేపర్లు లీకైతే ఇందులో ఒక్కరికి కూడా శిక్ష వేయలేదని విమర్శించారు.ప్రపంచంలోనే మేటిగా ఉన్న విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ విషయంపై నిష్పక్షికంగా ఈ లీకేజీకి కారణమైన వారిని గుర్తించాలని,దీనికి బాధ్యుడైన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ విద్యా వ్యవస్థలో సంస్కరణలు తేవాలని డిమాండ్తో దేశ నడిబొడ్డున విద్యార్థులు ఆందోళన నిర్వహించగా పోలీసులు విద్యార్థులపై టీఆర్ గ్యాస్ లు ప్రయోగించి, కర్రలతో విపరీతంగా ఆడపిల్లలని చూడకుండా, తలలు పగల గొట్టి రక్తాన్ని కళ్ళ చూస్తారా ఈ దేశం లో ప్రజాస్వామ్యం కొనసాగుతున్నదా, రాచరికపు పాలన నడుస్తున్నదా అని అన్నారు. మోడీ చిన్న ట్రంప్ అయినట్లు కనపడతు ఉన్నది, ట్రంప్ ప్రపంచంలోని దేశాలన్ని నా ఆధీనంలోనే ఉండాలని ఏదైతే ప్రయత్నం చేస్తున్నాడో మోడీ కూడా మనుషుల మధ్య మతాల చిచ్చు పెట్టి బాలరాముడిని వాడుకుని భారతదేశాన్ని పదికాలాలపాటు నేనే ఏలాలని కలలుగంటుండని కానీ విద్యార్థులు మేధావులు ఉద్యోగులు పేదలు రైతులు కార్మికులు మహిళలు ప్రతి ఒక్కరూ మోడీ తీసుకొస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాల వలన విసుకు చెంది మోడీకి గోరి కట్టే కాలం త్వరలోనే వస్తుందని తెలిపారు. సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగిన విద్యార్థులపై లాటిఛార్జి ని తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యార్థుల జోలికొచ్చిన ఏ ప్రభుత్వము మరల రాలేదని విద్యార్థుల జోలికొస్తే ఖబర్దార్ అన్నారు. విద్యార్థులకు మద్దతుగా పాశ్చాత్య దేశాలలో సైతం ఆందోళనలు చేపడుతున్నారని దీనిని మోడీ గుర్తించాలని వెంటనే నీట్ పేపర్ లీకేజ్ కి కారణమైన మరియు విద్యార్థుల చావుకు కారణమైన, విద్యార్థుల రక్తాన్ని కళ్ళజూసేందుకు కారణమైన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మంత్రివర్గం నుండి మోడీ తొలగించాలని డిమాండ్ చేశారు.తొలగించని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారి ఐలయ్య డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కందాల ప్రమీల పాలడుగు నాగార్జున పాలడుగు ప్రభావతి చిన్నపాక లక్ష్మీనారాయణ వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మహ్మద్ సలీం దండంపల్లి సత్తయ్య కంబాలపల్లి ఆనంద్ బొజ్జ వచ్చిన వెంకులు నాయకులు నలపరాజు సైదులు లింగస్వామి సరోజా దొంగరి వెంకన్న బొల్లు రవీందర్ సత్యనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆర్నా ఇన్‌ఫ్రా డెవలపర్స్ వ్యవస్థాపకులు ు సీఈఓ, ఓపెన్ ప్లాట్స్

విల్లాస్ ( ఓ పి వి) సృష్టికర్త డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి కి ప్రతిష్టాత్మకమైన “విజనరీ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ -- 2026” అవార్డు లభించింది.




కుత్బుల్లాపూర్ జులై 23రియల్ ఎస్టేట్ రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆర్నా ఇన్‌ఫ్రా డెవలపర్స్ వ్యవస్థాపకులు ు సీఈఓ, అలాగే ఓపెన్ ప్లాట్స్ ు విల్లాస్ ( ఓ పి వి) సృష్టికర్త డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి గారికి ప్రతిష్టాత్మకమైన “విజనరీ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ -- 2026” అవార్డు లభించింది.ఈ అవార్డును జూలై 19, 2026 ఆదివారం, హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో, జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శ్రీ ప్రగతి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ు బోనాల ప్రత్యేక అవార్డుల కార్యక్రమంలో అందజేశారు.ఐటీ మరియు రియల్ ఎస్టేట్ రంగాల్లో 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి గారు వేలాది మంది కుటుంబాలు, పెట్టుబడిదారులు సరైన ఆస్తుల్లో పెట్టుబడి పెట్టేలా మార్గనిర్దేశం చేశారు.రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకత, విశ్వసనీయత, సాంకేతికతను అందించాలనే లక్ష్యంతో ఆయన భారతదేశపు తొలి ఏఐ ఆధారిత రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫారమ్ ను రూపొందించారు. ఈ వేదిక కొనుగోలుదారులు, విక్రేతలు, డెవలపర్లు, పెట్టుబడిదారులు మరింత తెలివైన నిర్ణయాలు తీసుకునేలా సహాయపడుతోంది.వ్యాపార విజయాలతో పాటు సామాజిక సేవలోనూ విశేష కృషి చేస్తున్న డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి ఇప్పటికే సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ఏపీజే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డు స్వర్ణ నంది, వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. తాజాగా వాటి సరసన విజనరీ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్-- 2026 అవార్డును కూడా అందుకోవడం ఆయన సేవలకు మరో గొప్ప గుర్తింపుగా నిలిచింది.భారత రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింత పారదర్శకంగా, సాంకేతికంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దాలనే ఆయన దూరదృష్టికి ఈ అవార్డు మరో మైలురాయిగా నిలిచింది.ఓపెన్ ప్లాట్స్ మరియు విల్లాస్. కాం ప్రాపర్టీని తెలివిగా ఎంచుకోండి... తెలివిగా పెట్టుబడి పెట్టండి... మీ భవిష్యత్తును సురక్షితం చేసుకోండిఅవార్డులు వ్యక్తిని గౌరవిస్తాయి... కానీ సమాజంపై చూపిన ప్రభావమే ఒక నాయకుడిని చిరస్థాయిగా నిలబెడుతుంది. అలాంటి దూరదృష్టి కలిగిన నాయకుడిగా డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు.”డాక్టర్ అర్జున్ కొమ్మలపాటి కి రవీంద్ర భారతి లో జరిగిన సభలో పాల్గొన్న వక్తలు ప్రముఖులు బంధుమిత్రులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు. శుభాకాంక్షలు తెలిపారు

# రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన పాపిశెట్టి రాము

చెన్నారం గ్రామానికి చెందిన సంగెం శ్రీనుకు ఆర్థిక సాయం.. కుటుంబానికి భరోసా



, ఆమనగల్లు, జూలై 23:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన సంగెం శ్రీను ఇటీవల వెల్దండ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఏన్నం హాస్పిటల్ చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘసేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఆయనను పరామర్శించారు.బాధితుడి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పడంతో పాటు తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ, ప్రమాదంతో నిరాశ చెందవద్దని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. మానవత్వంతో ముందుకు వచ్చి చేసిన ఈ సహాయం స్థానికుల ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, రాకేష్, వెంకట్, కొర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.